# విశ్వాసము ద్వారా నీతిమంతునిగా తీర్చబడు సిద్ధాంతము.

## The Doctrine of Justification by Faith

**పాఠ్యోద్దేశము :** ఒక పాపి విశ్వాసము ద్వారా దేవుని నీతిలో ఎలా పాలిభాగస్థుడు కాగలడో చూపించుట.

**లేఖనము :** రోమా 1:17; 3:21; 5:2

**పద నిర్వచనములు :** 2వ భాగము, ఆరవ పాఠమును చూడుము.

### పాఠము

దేవుని యెదుట యదార్థముగా నుండుటకు రెండు మార్గములు కలవు. మొదటి మార్గమేమిటంటే ప్రతి ఒక్కటి సరిగా చేయడమైయున్నది. ఇది ధర్మశాస్త్ర క్రియల మూలమైనది. మరొక మార్గమేమిటంటే విశ్వాసమూలముగా దేవుని నీతి దానమును స్వీకరించుటయైయున్నది, రోమా 5:17, 18 చూడుము. పౌలు దీనిని విశ్వాస న్యాయము లేదా విశ్వాస సూత్రము అని పిలుచుచున్నాడు (రోమా 3:27). అలాగే అతడు అంటున్నాడు. "ఏలయనగా ధర్మశాస్త్రసంబంధమైన క్రియలమూలముగా ఏ మనుష్యుడును ఆయన దృష్టికి నీతిమంతుడని తీర్చబడడు; ధర్మశాస్త్రము వలన పాపమనగా ఎట్టిదో తెలియబడుచున్నది" (రోమా 3:20). ఆదాము స్వభావమునందు ఉన్న మానవుడు మంచి చెడుల తెలివితో దేనిని ఎన్నడూ మంచిదిగా చేయలేడు అను సత్యమును మనము తప్పక అంగీకరించాలి. అయిననూ, ఇది దేవుని నీతి మనకవసరమని ముందుగా చెప్పడం మాత్రమే కాదు. మన జీవితానికి దేవుని నీతిని మార్గదర్శిగా మనం తప్పక కలిగియుండాలనే వాస్తవాన్ని మనం అంగీకరించాలి.

"నీతి కొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు; వారు తృప్తిపరచబడుదురు" అని యేసు బోధించాడు. (మత్తయి 5:6). "సంతోషకరమైన వ్యక్తిగా" నుండుట ఎలా అనే సందర్భంలో ఆయన దీనిని ప్రస్తావించాడు. ఇది ఆత్మ యొక్క జీవనియమమై యున్నది. ఇది ఏ తప్పు చేయనివ్యక్తిని గూర్చిన ప్రకటన కాదు. దేవుని నీతి అంటే-మనకు ఆహారము మరియు నీరు లేనప్పుడు మనం వాటిని ఆశపడుచున్నట్లుగా అదే విధమైన ఆశతో క్రైస్తవుడు తన ఆత్మ (స్వభావం) కొరకు ఆశపడుట.

మన జీవితాలకు దేవుని నీతిని ఒక మార్గదర్శిగా కలిగియుండు నిమిత్తం దేవుని నీతి దానమును పొందుట అనేది అవసరమైయున్నది. యేసుక్రీస్తు నందున్న దేవుని కృపలో విశ్వాసమూలముగా ఈ రెండు ఆశీర్వాదముల క్రైస్తవులకు లభిస్తాయి. దేవుడు ఇప్పుడు ఈ క్రొత్త యుగములో తన నీతిని కనుపరిచాడు (రోమా 3:21, 22). ఇశ్రాయేలీయులు ధర్మశాస్త్రపు నీతిని పొందుచున్నపుడు " క్రీస్తు నందున్న" దేవుని నీతిని వారు అడ్డుకున్నారు. వారు చాలా మట్టుకు, విశ్వాసము చేత నడువలేదు. కాని తమ స్వనీతిని స్థాపించుటకు ప్రయత్నించిరి. రోమా 9:30-33 చూడుము.

ధర్మశాస్త్రము నీతిని కోరి "మనము విశ్వాసమూలమున నీతిమంతులమని తీర్చబడునట్లు క్రీస్తు నొద్దకు మనలను నడిపించుటకు ధర్మశాస్త్రము మనకు బాల శిక్షకుడాయెను" (గలతీ. 3:24). విశ్వాసము చేత దేవుని నీతిని ఎవరైననూ అంగీకరించ నపుడు "క్రీస్తు నందు" అతడు ఈ జీవితములో నడిపింపు కొరకు దేవుని నీతిని కలిగియుండు అవకాశమును పొగొట్టుకొని, దేవునితో నిత్యజీవమును కూడా పోగొట్టు కొనిన వ్యక్తిగా ఉండును. క్రైస్తవులు, విశ్వాసమూలమున నీతిమంతులుగా తీర్చబడు సిద్ధాంతముపై ఆధారపడి దేవుని నీతి దానమును పొందుకుంటారు; అయిననూ, పవిత్రత కొరకైక మన కార్యక్రమము-మనం దేవుని నీతికి దాసులమైయుండునట్లు మనల్ని కోరుతుంది (రోమా 6:18-22).

విశ్వాసము ద్వారా నీతిమంతునిగా తీర్చబడుట అంటే అర్థమేమిటి? నీతిమంతునిగా తీర్చుట అను పదము యొక్క అర్థము యదార్థముగా ప్రకటించుట లేదా యదార్థముగా చేయుట. " క్రీస్తు నందు" దేవుడు నమ్మకస్తులైన క్రైస్తవులను 100% యదార్థవంతులుగా ప్రకటించును. ఆయన దీనిని మన విశ్వాసమును బట్టి "కృప చేత బహుమానముగా" ఉండుటకు అనుమతించుచున్నాడు. దేవుని నీతి "క్రీస్తునందు" వెల్లడి ఆయెను మరియు మనము నీతిమంతులము కాకపోయినా ఆ నీతిలో మనము పాలిభాగస్థులమగుటకు మనము నీతిమంతులుగా తీర్చబడి యున్నాము. **మనము ఇష్టపూర్వకముగా పాపులము కాదు.** ఒకే సమయములో నీవు ఇష్టపూర్వకమైన పాపిగా ఉండి విశ్వాసముచేత నడువలేవు. అయిననూ, మనము అమాయకత్వము లేదా బలహీనతను బట్టి పాపులమైయున్నాము.

దేవుడు పాపులతో సహవసించుటకు తన స్వభావము తనను అనుమతించదు అని మనము గుర్తుంచుకొనవలెను. అయిననూ, "గుర్తును పోగొట్టుకొనిన వానిని" (పాపి) దేవుడు "క్రీస్తు నందు" నీతిమంతునిగా లెక్కించి అతనితో ఆయన వాసం చేయగలడు. పైన చెప్పబడిన మాటల నిమిత్తము ఈ క్రింది లేఖనములు తప్పక చదివి ధ్యానించవలెను.

> *క్రీస్తును సంపాదించుకొని, ధర్మశాస్త్రమూలమైన నా నీతిని గాక, క్రీస్తునందలి విశ్వాసము వలననైన నీతి అనగా విశ్వాసమును బట్టి దేవుడు అనుగ్రహించు నీతి గలవాడనై ఆయన యందు అగపడు....*
>
> *ఫిలిప్పీ. 3:9.*

> *మరణము ఒకని అపరాధమూలమున వచ్చినదై ఆ యొకని ద్వారానే యేలినయెడల కృపా బాహుళ్యమును నీతిదానమును పొందువారు జీవము గలవారై, మరి నిశ్చయముగా యేసు క్రీస్తను ఒకని ద్వారానే యేలుదురు.*
>
> *రోమా 5:17.*

విశ్వాస న్యాయము ఎలా పని చేసిందో చెప్పడానికి అబ్రాహాము ఒక గొప్ప ఉదాహరణ.

*లేఖనమేమి చెప్పుచున్నది? అబ్రాహాము దేవుని నమ్మెను, అది అతనికి నీతిగా ఎంచబడెను.*

*రోమా 4:3*

రాజైన దావీదు ఈ ఆశీర్వాదమును గుర్తించాడు. మరొక ప్రక్క లేఖనాన్ని చూపిస్తూ అతడు కూడా అదే చెప్పాడు. "ప్రభువు చేత నిర్దోషియని ఎంచబడిన వాడు ధన్యుడు" రోమా 4:8. ఇది విశ్వాసము చేత నీతిమంతునిగా తీర్చబడు సిద్ధాంతమైయున్నది. ఒక క్రైస్తవుడు దేవునితో మంచి భాందవ్యమును కలిగియుండుటకు కేవలం ఇది మాత్రమే మార్గమైయున్నది. మనం దేవుని నీతిదానమును కలిగియుండు నిమిత్తం యేసురక్తమునందు విశ్వాసమును తప్పక కలిగియుండాలి. బలహీనతలోను మరియు అమాయకత్వంలోను చేసిన మన స్వంత పాపములను గూర్చి నేరారోపణ భావములను తొలగించుకొనుటకై ఆయన నీతి దానమునందు మనం తప్పక విశ్వాసముంచాలి.

యేసు క్రీస్తు ఈ లోకములోనికి వచ్చెను అను దానిని గూర్చి ఎలా జరిగినదో ఇక్కడ ఉన్నది.

*ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచి పెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్ను తాను తగ్గించు కొనెను. అందుచేతను పరలోకమందున్న వారిలో గాని, భూమి మీద ఉన్నవారిలోగాని, భూమి క్రింద ఉన్న వారిలోగాని, ప్రతివాని మోకాలును యేసునామమున.......దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను.*

*ఫిలిప్పీ. 2:6-9.*

మన వంటి స్వభావమువలె నున్న ఆదాము స్వభావములో యేసు యొక్క పరిపూర్ణమైన జీవితమును బట్టి మరియు దేవుని చిత్తమును జరిగించుటకు సిలువపై ఆయన మరణము కొరకు ఆయన కలిగిన సమర్పణను బట్టి దేవుడు ఈ లోకములో ఆయనతో "క్రీస్తునందు" అను యుగమును స్థాపించుటలో తగినవాడైయున్నాడు. సిలువ పై యేసు చేసిన సమస్తమును బట్టి క్రైస్తవులు ఆయనను దయానుగ్రహము వలె కలిగియుండెను. అంటే మన పరిహారార్థబలియైన యేసు రక్తములో, దేవుడు మన విశ్వాసమును చూచినప్పుడు ఆయన మనలను నీతిమంతులనుగా ఎంచును. యేసు మన ప్రధాన యాజకుడు, తన స్వంత రక్తమును అర్పించును. దేవుని సింహాసనము ఎదుట ఇది మన కరుణాపీఠమైయున్నది (రోమా 3:25).

మనము ఒక బహుమానమువలె నీతిమంతులముగా తీర్చబడితిమి. మనము పాపము మరియు మరణము యొక్క శక్తుల నుండి లోకములో "ఆదాము నందు" విడిపించబడితిమి, అలాగే మన స్వంత బలహీనతల నేరము నుండి కూడా విడిపించ బడుట కొనసాగుచున్నది (రోమా 3:24). ఇప్పుడు మనం "ఆదాములో క్రీస్తునందు" దేవుని సహవాసములో జీవించగలము. ఆయన ఉగ్రతకు భయపడకుండా ఆయన నీతిని మనము మనకు విశ్వాస న్యాయముగా చూడగలము. దేవుని యొక్క మహిమా వ్యక్తిత్వముతో సారుప్యములోనికి మన వ్యక్తిత్వమును తెచ్చుపనిలో మన బలహీన ప్రవర్తనను గూర్చి అవమానముగా భావించనక్కరలేదు.

*ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మన కోసము పాపముగా చేసెను.*

*2 కొరింథీ. 5:21.*

"క్రీస్తునందు" మనకు దేవుని నీతి, విశ్వాసము నుండి విశ్వాసముకు బయలు పరచబడెను. మన విశ్వాసము గొప్పదిగా ఉండినప్పుడు, దేవుని నీతి గూర్చి మరింత సాక్ష్యమిచ్చుచూ మరియు అదే మహిమకు మరింత సారూప్యము పొందగలము. రోమా 1:17 మరియు 2 కొరింథీ. 3:18 చదువుము. మన విశ్వాసమునకు మనము విధేయులమైయున్నాము (రోమా 1:5). మనలను పరిశుద్ధతలోనికి నడిపించు దేవుని నీతికి మనము బానిసలైయున్నాము (రోమా 6:19). "నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించును" అనునది రోమా పత్రిక యొక్క అంశముగా ఎందుకు పరిగణింప బడినదో మనము గ్రహించగలము.

## చర్చ కోసం ప్రశ్నలు

1. దేవుని యెదుట యదార్థముగా ఉండుటకు గల రెండు మార్గములను పేర్కొనుము.
2. మానవుడు శరీరములో జీవించుచుండగా తనను గూర్చి తప్పక అంగీకరించవలసిన రెండు సత్యములను పేర్కొనుము.
3. ఇశ్రాయేలీయులు పెద్ద తప్పు చేశారు. అది ఏమైయుండెను?
4. మోషేకు దేవుడిచ్చిన ధర్మశాస్త్రము యొక్క ఉద్దేశము ఏమిటి?
5. విశ్వాసము ద్వారా నీతిమంతునిగా తీర్చబడుట అంటే అర్థము ఏమిటి?
6. నీతిమంతునిగా తీర్చుట అనునది ఇష్ట పూర్వకమైన పాపమును అనుమతించును అని ఆలోచించుట మర్మము కానిదైయుండెను, ఎందుకు?
7. అబ్రాహాము, మరియు దావీదులను గూర్చి పౌలు రెండు వాక్యములను చెప్పెను. ఆ రెండు ఒకే విధముగా ఎలా ముగించబడెనో వివరించుము.
8. ఒక క్రైస్తవుడు దేవుని సహవాసములో ఎలా ఉండగలడు మరియు అతని లేక ఆమె యొక్క దుర్నీతిని గూర్చి తప్పుగా భావించకుండా ఎలా ఉండగలడు?
9. "క్రీస్తునందు" మనకు దేవుడు తన నీతిని ఎందుకు బయలుపరచెను?
10. దేవుని నీతి కొరకైన ఒక క్రైస్తవుని ఆశను గూర్చి యేసు ఏమి బోధించాడు?